మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన బుర్ర అశోక్‌గౌడ్



గౌతంనగర్: తెలంగాణ రాష్ట్ర సోలార్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర అశోక్‌గౌడ్ బుధవారం మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఆయన కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఏర్పాటు



మల్లాపూర్: మల్లాపూర్ పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాస్టర్ సీహెచ్ రాజు, ఉపాధ్యక్షుడిగా పాస్టర్ ఈఎస్‌జాను, ప్రధాన కార్యదర్శిగా పాస్టర్ స్టీఫెన్ కృపాదానం, సంయుక్త కార్యదర్శిగా పాస్టర్ సాయిలు, కోశాధికారిగా పాస్టర్ విజయ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా పాస్టర్ అనిల్, సిస్టర్ వసంతలను ఎన్నుకున్నారు.

ముమ్మరంగా ఓటరు స్లిప్పుల పంపిణీ



రామంతాపూర్ : ఉప్పల్ నియోజకవర్గంలో ఓటర్ల స్లిప్పుల పంపిణీ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుంది. జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలో గత నెల 25 నుంచి ఇంటింటికి తిరుగుతూ ఓటరు స్లిప్పులను అందజేస్తున్నారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 5,40,052 మంది కాగా అందులో పురుషులు 2.79,495, మహిళలు 2,60516, ట్రాన్స్ జెండర్లు 41 మంది ఉన్నారు. వీరందరికీ ఈనెల 3లోగా వరకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని రామంతాపూర్, హబ్సిగూడ, చిలుకానగర్, ఉప్పల్ పరిధిలో ఉన్న 173 పోలింగ్ బూత్‌లలోనూ ఓటరు స్లిప్పుల పంపిణీ కొనసాగుతుంది.

ప్రభుత్వం మనదే..ప్రతినిధి కావాలి



మాట్లాడుతున్న మైనంపల్లి

మల్కాజిగిరి: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని నియోజకవర్గం తరుపున ప్రతినిధిని అందించాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. బుధవారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ బీజేఆర్ నగర్‌లో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ప్రచారంలో ఆయన పార్టీ అభ్యర్థి సునీతారెడ్డితో కలిసి పాల్గొన్నారు. మాటల ప్రభుత్వం పోయిందని ప్రస్తుతం చేతల ప్రభుత్వం ఉందన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేరని, మన తరుపున మాట్లాడడానికి అధిష్టానం సునీతారెడ్డికి అవకాశం కల్పించిందన్నారు. ఆమెను గెలిపిస్తే స్థానిక సమస్యలను పరిష్కరించే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. ఇప్పటికే అమలవుతున్న పథకాలపై ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని వాటిని నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ యాదవ్, ఉమేష్‌సింగ్, శ్రీను , సత్యమూర్తి, సత్యనారాయణ, లక్ష్మీకాంత్‌రెడ్డి, సతీష్‌కుమార్, జలంధర్‌రెడ్డి, గద్వాల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



మచ్చబొల్లారం ప్రచారంలో కార్పొరేటర్ రాజేంద్రనాథ్

మేడిపల్లి: దేశ సమగ్రత, అభివృద్ధికి పాటుపడే కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్, మాజీ శాసనసభ్యుడు మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 20,19,18,17,7,6వ డివిజన్‌లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల సానుకూలంగా ఉన్నారన్నారు. త్వరలో జరగబోయే మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. నగర డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీలతభద్రునాయక్, యువజన నాయకులు, ఎస్సీ, ఎస్టీసెల్ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

అల్వాల్: మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం మచ్చబొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తుకు ఓటువేసి సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు బొబ్బిలి సురేందర్‌రెడ్డి తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక



బోడుప్పల్: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలతో ఆ పార్టీ పట్ల ప్రజల్లో రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్ 21వ డివిజన్ కార్పొరేటర్ సుమన్‌నాయక్ ఆధ్వర్యంలో బుధవారం పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి తమ పార్టీలో ప్రజలు చేరుతున్నారన్నారు. 21వ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బోడుప్పల్ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, మేడ్చల్ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, నాయకులు రాపోలు రాములు, బొమ్మక్ రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా కార్మిక దినోత్సవం



మల్లాపూర్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి



ఇందిరా నెహ్రూనగర్‌లో అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



అల్వాల్‌లో పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న నాయకులు

మల్లాపూర్: మల్లాపూర్, నాచారం డివిజన్ పరిధిలోని పారిశ్రామికవాడలో బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మల్లాపూర్ వార్డు కార్యాలయం సమీపంలో మున్సిపల్ కార్మికుడు కుర్మన్న ఏర్పాటు చేసిన బీఆర్‌టీయూ జెండాను మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. నాచారం, మల్లాపూర్‌లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గణేష్ జెండాను ఎగురవేశారు. నాచారం ఈఎస్‌ఐ ఆస్పత్రి ప్రాంగణంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్,(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో జెండాను నర్సింగ్ సూపరిడెంటెండ్ సీతామహాలక్ష్మి ఆవిష్కరించారు.



నాచారం పారిశ్రామికవాడలో..



ఈఎస్ఐ ఆస్పత్రిలో..



అల్వాల్ ఈ-సేవా కేంద్రం వద్ద..

పదో తరగతి ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



10/10 ప్రీతి, ఆనంద్‌లను అభినందిస్తున్న లిటిల్ ఫ్లవర్ స్కూల్ యాజమాన్యం



10/10 త్రివేణి స్కూల్ విద్యార్థులను అభినందిస్తున్న కార్పొరేటర్ శాంతి

అల్వాల్: పదో తరగతి ఫలితాల్లో అల్వాల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కె.సదానంద్, ప్రిన్సిపాల్ జ్యోతిసదానంద్ అన్నారు. విద్యార్థులు ప్రీతి, ఆనంద్‌లు 10/10 జీపీఏ సాధించగా.. ఐదుగురు విద్యార్థులు 9.8 జీపీఏ, 8 మంది విద్యార్థులు 9.7 జీపీఏ, 10 మంది విద్యార్థులు 9.5 జీపీఏ, ఐదుగురు విద్యార్థులు 9.3 జీపీఏ, ముగ్గురు విద్యార్థులు 9.2 జీపీఏ సాధించారు. డైరెక్టర్ సాహితిసదానంద్, వైస్ ప్రిన్సిపాల్ శివిలిరాయి, హెడ్ మాస్టర్స్ లక్కీ శామ్యూల్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ రవిగౌడ్

- పది ఫలితాల్లో అల్వాల్ త్రివేణి స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపల్ శ్రీసుధ తెలిపారు. బుధవారం 10/10 జీపీఏ సాధించిన త్రివేణి స్కూల్ విద్యార్థులు శివవర్ధన్, రాధామాధవ్, మిత్రాదిత్యలను అల్వాల్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందచేసి అభినందించారు. అల్వాల్ జోనల్ ఇన్‌చార్జి వెంకట్రావు, సెంట్రల్ సైన్స్ ఆఫీస్ సుబ్బారావు, ఇన్‌చార్జి పంకజ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- మచ్చబొల్లారం హోలిఫైత్ హైస్కూల్ విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ రవిగౌడ్ బుధవారం అభినందించారు.
- అల్వాల్‌లోని గీత హైస్కూల్ విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. మంగళవారం స్కూల్ కరెస్పాండెంట్ హరినాథ్, ఉపాధ్యాయులను సత్కరించారు.
- ఓల్డ్ అల్వాల్‌కు చెందిన పల్లవి ప్రొగ్రెసివ్ హైస్కూల్ విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. విద్యార్థులు అబ్రార్, సంపత్‌కుమార్‌లు 10/10 జీపీఏ సాధించగా.. రిషిగ్నరెడ్డి, సాయికార్తీక్‌లు 9.7/10 జీపీఏ సాధించి ఉత్తమ ఫలితాలు సాధించారు. స్కూల్ చైర్మన్ మాధవర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ స్వర్ణలత, ప్రభాకర్‌లు విద్యార్థులను అభినందించారు.



గీత హైస్కూల్ యాజమాన్యాన్ని సత్కరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు



పల్లవి ప్రొగ్రెసివ్ స్కూల్ విద్యార్థులు..

గౌతంనగర్: మల్కాజిగిరి భాష్యం స్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. భాష్యం స్కూల్‌కు చెందిన 9 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించగా.. 64 మంది విద్యార్థులు 9 జీపీఏ పైగా సాధించారు. అనంతరం స్కూల్ యాజమాన్యం విద్యార్థులను అభినందించారు.

10 తరగతి ఫలితాల్లో విజయరత్న విజయకేతనం



మేడిపల్లి: పదవతరగతి ఫలితాల్లో విజయరత్న పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫతితాలు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఫలితాల్లో భాగంగా పదికి పది జీపీఏ సాధించిన విద్యార్థులు 45మంది, 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులు 30మంది, 9.7 జీపీఏ సాధించిన విద్యార్థులు 23 మంది, 9.5° జీపీఏ సాధించిన విద్యార్థులు-7మంది, 9.3 సాధించిన విద్యార్థులు 22, 9.2 విద్యార్థులు 19, 9 సాధించిన వారు-16 మంది ఉన్నారు.ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం మాట్లాడుతూ..విద్యార్థులు కఠోరశ్రమ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల తోడ్పాటు నిబద్ధతే విజయానికి కారణమని తెలిపారు. పదికి పది జీపీఏ సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు కె.విజయసేనారెడ్డి, యం.నరేంద్రనాథ్, యం, నర్సింహారావు, కె.శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. పాఠశాల యాజమాన్యం తరుపున ప్రిన్సిపాల్ కే.శ్రీనివాస్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులను, సిబ్బంది పాత్రను కొనియాడారు.

ఉప్పల్ భాష్యం స్కూల్లో వందశాతం ఉత్తీర్ణత



మేడిపల్లి: పదవతరగతి ఫలితాల్లో ఉప్పల్ భాష్యం ఉన్నత పాఠశాలకు చెందిన 11 మంది విద్యార్థులు పదికి పది జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్‌చార్జి అంకమరావు పదికి పదిశాతం జీపీఏ సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణకుమారి మాట్లాడుతూ.. ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాటు అందుకు కృషిచేసిన ఉపాధ్యాయ బృందానికి, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

అభినందనలు



రామంతాపూర్ : డివిజన్ పరిధిలోని వెంకటరెడ్డి నగర్, సాయిరాం కాన్వెంట్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. క్షేత్ర, భావన అనే విద్యార్థినులు పదికి పది జీపీఏ సాధించి అందరి ప్రశంసలు పొందారు. వీరిని బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్న నాటి నుండే క్రమశిక్షణ అలవర్చుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ పెద్దింటి బుచ్చిరెడ్డి, డైరెక్టర్ సాయిరాంరెడ్డి, ఇన్‌చార్జి మానసారెడ్డి, యాకూబ్ పాల్గొన్నారు.

ఫోర్జరీ కేసులో ఇద్దరి రిమాండ్

మల్లాపూర్: ఓ ప్లాట్‌ను ఫోర్జరీ చేసి విక్రయించిన కేసులో నాచారం పోలీసులు బుధవారం ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నాచారం ఇన్‌స్పెక్టర్ నందీశ్వర్‌రెడ్డి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మల్లాపూర్‌లోని దత్తాత్రేయనగర్ కాలనీ సర్వే నెంబర్ 53,55,99లో సేవియోడి సౌజా తల్లిదండ్రుల పేరున 500 గజాల ఖాళీ స్థలం ఉంది. భూ యజమానులు బెంగళూర్‌లో ఉంటున్నారు. దీనిని అవకాశంగా తీసుకున్న మల్లాపూర్ గ్రీన్‌హీల్స్ కాలనీకి చెందిన సుర్వి శ్రీనివాస్‌గౌడ్, శామీర్‌పేట్ తుంకుంటకు చెందిన గూడురు ప్రవీణ్‌రెడ్డి మరికొందరితో కలిసి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించారు. ప్లాట్ యాజమనులు చని పోయినట్లు నకిలీడెత్ సర్టిఫికెట్ రూపొందించి 2003లో కాప్రా ఎమ్మార్వో ఆఫీసులో సుర్వి శ్రీనివాస్ గౌడ్ రెండు సెల్ డీడీలను తయారు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ప్లాట్లను ఎక్కువ ధరకు వేరే వ్యక్తులకు అమ్మేశారు. యజమానుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన నాచారం పోలీసులు నిందితులు సుర్వి శ్రీనివాస్‌గౌడ్, గూడురు ప్రవీణ్‌రెడ్డిలను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

మల్కాజిగిరిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్
- సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

అల్వాల్: మల్కాజిగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మాజీ మంత్రి, బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం ఎస్సీ మోర్చా విభాగం ఆధ్వర్యంలో ల్వాల్ వీబీఆర్ గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఎస్సీ, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటానన్నారు. దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గమైన మల్కాజిగిరి పార్లమెంట్‌లో తనను గెలిపిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ క్రాంతి కిరణ్, మేడ్చల్ జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు మురళీ, కరుణాకర్, లవకుమార్, నాగరాజు, రమేష్, యాదగిరి, జయపాల్, మల్లిఖార్జునగౌడ్, మాణిక్‌రెడ్డి, లక్ష్మణ్, పద్మిని, సుజాత పాల్గొన్నారు.

నేడు రామంతాపూర్‌లో ఈటల రోడ్ షో



బీజేపీ ఎస్సీ మోర్చా సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

రామంతాపూర్ : మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సాయంత్రం రామంతాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామంతాపూర్ చౌరస్తా నుంచి ఇందిరానగర్ జెండా వరకు మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ రోడ్ షో నిర్వహించనున్నట్లు డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్‌రావు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్, భేతి సుభాష్‌రెడ్డితో పాటు కార్పొరేటర్లు బండారు శ్రీవాణి వెంకట్‌రావు, కక్కిరేణి చేతన హరీష్, కన్వీనర్ దేవసాని బాలచందర్ తదితరులు పాల్గొంటారన్నారు.

సంక్షేమ పథకాలే బీజేపీని గెలిపిస్తాయి



హబ్సిగూడలో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

హబ్సిగూడ: మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ని గెలిపించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ బేతి స్వప్నారెడ్డి బుధవారం హబ్సిగూడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే నరేంద్రమోదీ మళ్లీ ప్రధానమంత్రి కావాలన్నారు. మోదీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాలు బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అవకాశమివ్వండి.. ప్రజాపాలన అందిస్తా

మల్కాజిగిరి స్వతంత్ర ఎంపీ అభ్యర్థి వైష్ణవి ప్రసాద్



కొత్తపేటలో ప్రచారం చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి వైష్ణవి ప్రసాద్

నాగోలు: మల్కాజిగిరి పార్లమెంట్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాని, ప్రజల మనిషిగా, నిత్యం ప్రజల మధ్యే ఉండి ప్రజాపాలన అందిస్తానని మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పెండ్యాల శేషసాయి వరప్రసాద్ (వైష్ణవీ ప్రసాద్) అన్నారు. బుధవారం ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని కొత్తపేట, మారుతీనగర్, చైతన్యపురి, నాగోలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్రహ్మశ్రీ సుభాష్ పత్రిజీ ఆశీస్సులతో పిరమిడ్ పార్టీ బలపర్చిన తనను ఫ్లూట్ గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి ఎంపీగా గెలిపించాలని కోరారు. తనను గెలిపిస్తే ప్రజలందరికీ విద్య, వైద్యం ఉచితంగా అందిచడం, ప్రతి నియోజకవర్గంలోనూ ఆదర్శ విద్యాలయాలు, ధర్మాసుప్రతులు నెలకొల్పడంతో పాటు నిత్యం ప్రజల మధ్యే ఉండి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ప్రజల వినతుల స్వీకరణ, పరిష్కారానికి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కార్యాలయం ఏర్పాటు చేస్తానని తెలిపారు. సరికొత్త పరిశ్రమల స్థాపనకు రూపకల్పన, యువతకు ఉపాధి అవకాశాలు, చెరువుల సంరక్షణ, సుందరీకరణ, కబ్జాల నుంచి చెరువులను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు. జవహర్‌నగర్‌లో ఉన్న వ్యర్థాల గుట్టను తొలగించడానికి, కరిగించడానికి ప్రణాళిక అమలు చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వైష్ణవీ ప్రసాద్‌కు కాలనీవాసులు పెద్దఎత్తున సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దడ్డు సుబ్రహ్మణ్యం, రాజేశ్వరరావు, ప్రబల విశ్వానాథం, కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

'రాగిడి' విజయానికి సమష్టిగా కృషి చేయాలి



మల్లాపూర్‌లో మటన్ కొట్టి ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి.



నాచారంలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

మేడిపల్లి: బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు బీఆర్‌ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయానికి సమష్టిగా కృషి చేయాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, అన్నారు. బుధవారం పార్టీ అధ్యక్షుడు బండారి రవీందర్, దొంతిరి హరిశంకర్ రెడ్డి,మద్ది యుగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా సమావేశం నిర్వహించారు. 3వ డివిజన్ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డివిజన్ నాయకులు, పార్టీశ్రేణుల అభిప్రాయం మేరకు నూతన అధ్యక్షుడిగా కోనేటి వెంకట్, వర్కిగ్ ప్రసిడెంట్‌గా బానోత్ భిక్షపతి నాయక్, వైస్ ప్రసిడెంట్ మనోహర్ రెడ్డి, పిన్నపురెడ్డి, జనరల్ సెక్రటరీగా పింగిలి జోగిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ బింగి శ్రీనివాస్ గౌడ్, బానోత్ పాండులను ఎన్నుకున్నారు. అనంతరం యూత్ కమిటీ, సీనియర్ సిటిజెన్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ..త్వరలో డివిజన్ పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీని బలోపేతం చేస్తూ జరగబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు.

జోరుగా బీఆర్‌ఎస్ నేతల ప్రచారం

మల్లాపూర్: మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా మల్లాపూర్‌లో బీఆర్‌ఎస్ నేతలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఓల్డ్ మల్లాపూర్, భవానీనగర్, కెఎల్‌రెడ్డినగర్, హెచ్‌సీఎల్ కాలనీలో ఇంటింటి ప్రచారం చేశా రు.

నాచారంలో..

పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ ఆధ్వర్యంలో నాచారం భవానీనగర్‌లో ఇంటింటి ప్రచారం చేశారు. కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ మాట్లాడుతూ మల్కాజ్‌గిరిలో రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమన్నారు.

బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధే కనిపిస్తోంది



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్: రాష్ట్రంలో ఎక్కడ చూసినీ బీఆర్‌ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధే కనిపిస్తుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాజీ ఎమ్మెల్యే కనకారెడ్డి నివాసంలో జరిగిన మచ్చబొల్లారం డివిజన్ బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, రావుల అంజయ్య, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, రాజేష్, లక్ష్మణ్‌యాదవ్, శోభన్‌బాబు, లక్ష్మణ్‌యాదవ్, సరితా, రమేష్, సులోచన తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేద్దాం



పీర్జాదిగూడలో ఇంటింటి ప్రచారం చేస్తున్న మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బండారి రవీందర్

బోడుప్పల్: బీఆర్‌ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని మేయర్లు సామల బుచ్చిరెడ్డి, జక్క వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం బోడుప్పల్ బీఆర్‌ఎస్ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న వారు పలు అంశాలపై చర్చించారు. 3న జంట నగర పాలక సంస్థల్లో బైక్ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. 4, 5 తేదీల్లో కేటీఆర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి రోడ్ షోల విజయవంతానికి కృషి చేయాలన్నారు. పీర్జాదిగూడ నగర పాలకసంస్థ నూతన అధ్యక్షుడిగా ఎన్నికై న బండారు రవీందర్‌ను వారు అభినందించారు. కార్యక్రమంలో నేతలు కొత్త రవిగౌడ్, చీరాల నర్సింహ్మా, బొమ్మక్ విశ్వనాథ్, మీసాల కృష్ణ , చంటి శ్రీను, బందారం శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

28వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం


బోడుప్పల్: మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ 28వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ చీరాల నర్సింహ్మా బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పెంటారెడ్డి కాలనీ, ఎస్సీ బస్తీల్లో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. గతంలో బీఆర్‌ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని కోరారు.

కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంతోష్, ప్రధాన కార్యదర్శి శివ, మహిళా అధ్యక్షురాలు భార్గవి తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు బీఆర్‌ఎస్

మేడిపల్లి: మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపే లక్ష్యంగా పీర్జాదిగూడలో ఎన్నికల ప్రచారంలో కార్పొరేషన్ 5వ డివిజన్ అధ్యక్షుడు మునికుంట్ల కిరణ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం బిపియం కాలనీ, భూలక్ష్మీకాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి,అధ్యక్షుడు బండారి రవీందర్, ప్రధానకార్యదర్శి ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో రాగిడి లక్ష్మా రెడ్డిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో గుర్లెపల్లి సత్యనారాయణ గౌడ్, ప్రదీప్ కుమార్, ప్రమోద్ కుమార్, రాజు,మల్లేష్ యాదవ్ కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

శ్రామికవర్గం చైతన్యానికి ప్రతిరూపమే మేడే



కుషాయిగూడ: శ్రామికవర్గం చైతన్యానికి ప్రతిరూపం మేడే అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దామోదర్ రెడ్డి అన్నారు. 138వ మేడే వేడుకలను గురువారం ఈసీఐఎల్, హెచ్ బీకాలనీ, ఏఎస్‌రావునగర్, కుషాయిగూడ ప్రాంతాల్లో ఎర్ర జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కార్మికులు శ్రమదోపిడీ, బానిసత్వం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కలిగించిన రోజు అన్నారు. మేడేను స్ఫూర్తిగా తీసుకుని కార్మిక చట్టాలు, హక్కులను పరిరక్షించుకోవాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శంకర్‌రావు, నేతలు లక్ష్మీనారాయణ, నర్సింహ్మా, సాయిలు, స్వామిదాస్, జాన్, కృపాకర్, నర్సింగరావు, బిక్షపతి, సాయిలు, నర్సింహ్మారావు, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్యప్రసాద్ తదితరులున్నారు.